www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 8 మార్చి 2025

5

తూర్పుగోదావరి

నఖ చిత్రంతో శుభాకాంక్షలు

'మహిళలు.. మహారాణులు' అంటూ నఖ చిత్రం ద్వారా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ నఖచిత్రకారులు డాక్టర్ రవి పరస దీన్ని రూపొందించారు.

:: ప్రజాశక్తి - రాజమహేంద్రవరం::

ప్రజలపై మోయలేని భారాలు

- హామీలను అమలు చేయని కూటమి సర్కారు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు
- సమస్యలు వింటూ... చైతన్య పరుస్తూ..
- తాళ్లరేవులో సాగిన ప్రజా చైతన్య యాత్ర

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, తాళ్లరేవు

ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు వేస్తున్నాయని, తొమ్మిది నెలల పాలనలో కూటమి ఇచ్చిన హామీలు అమలు కాలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక సమస్యలపై సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్ వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలను చైతన్య పరుస్తూ తమ యాత్రలు 17వరకూ జరుగుతాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 22 నుంచి 28 వరకు వివిధ రూపాల్లో ఆందోళన చేపడతామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్, మే నెలల్లో సమరశీల పోరాటానికి సిద్ధం అవుతామన్నారు.

సమస్యలు వింటూ.. వినతులు స్వీకరిస్తూ..

ఉదయం కాకినాడలో ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర అక్కడ నుంచి బయలుదేరి తాళ్లరేవు మండలంలో రాత్రి వరకు జరిగింది. గురజానపల్లి, సత్తరవు చొల్లంగి, చొల్లంగిపేట, మట్లపాలెం, రాఘవేంద్రపురం, పటవల, కోరంగి, పెద్దబొడ్డు, చిన్నబొడ్డు, సీతారామపురం గ్రామాల్లో సాగిన ఈ యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. దారి పొడవునా ప్రజలు సిపిఎం బృందానికి స్థానిక సమస్యలను ఏకరువు పెట్టారు. దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజలు, నిరుద్యోగులు, రైతులు, ఉపాధి కూలీలు పలు సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు.

కూలి రూ.130 మించి రావట్లేదు...

చొల్లంగిలోని ఎస్‌సి కాలనీకి చెందిన ఉపాధి కూలీలు పండు గంగాభవాని, నాగలక్ష్మి, పెమ్మాడ కరుణకుమారి, వెంకటేశ్వరమ్మ తదితరులు మాట్లాడారు. ఉపాధి పనుల్లో కనీస వేతనం అందట్లేదన్నారు. వేసవిలో అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, అవి కూడా 10 వారాలుగా ఇవ్వలేదన్నారు. అడిగిన వారందరికీ పనులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకి రూ. 130 మించి కూలి రావడం లేదన్నారు. అలాగే స్థానికంగా డ్రెయినేజీలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వివరించారు. ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు జీవిస్తున్న పరిస్థితి ఉందన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతూ...

పింఛన్లు మంజూరు చేయట్లేదు

రాఘవేంద్రపురంలో ఉన్న దళిత కాలనీలోని బృందం పర్యటించింది. ఈ సందర్భంగా స్థానికులు దోనం రాఘవ, సత్యవతి, మచ్చ చిలకమ్మ, నాగరాజు తదితరులు పలు సమస్యలను బృందానికి వివరించారు.కొత్త పింఛన్లు మంజూరు చేయట్లేదన్నారు. తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, బయట కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. వ్యవసాయ పనులు లేక, ఉపాధి పనులు పూర్తిస్థాయిలో కల్పించక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా

నిరుద్యోగ యువతతో....

ఉపాధి లేదు ఉద్యోగాలు లేవు

నిరుద్యోగులు కుంకి శివ, దిమ్మల చింటూ, సిద్దు, శ్యామ్ కిషోర్ తదితరులు బృందం వద్ద తమ సమస్యలను ఏకరువు పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి పది నెలలైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం లేదన్నారు. ఉపాధి కోసం రాష్ట్రాలను దాటి తక్కువ జీతాలకు పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ హామీలు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కాని వాటిని భర్తీ చేయడం లేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా అందట్లేదన్నారు.

సైకిల్ యాత్రలో పాల్గొన్న వి.శ్రీనివాసరావు, తదితరులు

శ్రీనివాసరావు వారితో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంపై ఈ నెల 12న విజయవాడలో జరగనున్న ధర్నాకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురి విద్యుత్ బిల్లులను పరిశీలించారు. అక్కడ బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను పరిశీలించారు. ప్రభుత్వం సర్దుబాటు, సర్ చార్జీల పేరుతో సామాన్యులపై బాదుడు సరికాదన్నారు. దళితులకు ఇవ్వాల్సిన ఉచిత విద్యుత్ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

పటవలలో పలువురు కౌలు రైతులతో సిపిఎం బృందాన్ని కలిసి సమస్యలను వివరించారు. కౌలు రైతులు డేగల చిట్టిబాబు, డి.చంద్రశేఖర్, చింతా బసవయ్య, కె.సత్తిరాజు, బి.చంద్రశేఖర్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు హరిబాబు మాట్లాడారు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయన్నారు. అప్పులు చేసి పంటలను సాగు చేస్తున్నారన్నారు. గిట్టుబాటు ధర రాక, ప్రభుత్వ పథకాలు అందక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామన్నారు. మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై వినతిపత్రం అందివంచారు. అనంతరం పాత కోరంగిలోని ఐరన్ బ్రిడ్జిని సిపిఎం నేతలు పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా నాయకులు దువ్వా శేషబాబ్జి, కెఎస్.శ్రీనివాస్, ఎం.రాజశేఖర్, పలివెల వీరబాబు, సిహెచ్.రాజకుమార్, నీలపాల సూరిబాబు, సిహెచ్.రమణి, డి.క్రాంతి కుమార్, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, కె.సింహాచలం, కె.వీరబాబు, కె.సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.



పటవలలో కౌలురైతుల సమస్యలు వింటూ...

మహిళా చట్టాల అమలుకు చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన చట్టాలను నూరుశాతం అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సరస్వతి ఘాట్ వద్ద శుక్రవారం హెల్ప్ లైన్ నెంబర్లు, మహిళా చట్టాలపై అవగాహన కల్పించే పోస్టర్లను వారు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సునీత, కలెక్టర్ ప్రశాంతి, డిఎల్ఎస్ఎ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడారు. మహిళలకు చట్టాలపై న్యాయ వ్యవస్థ, రెవెన్యూ, పోలీస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మీడియ సహకారాలతో అవగాహన కల్పిస్తున్నామన్నారు. బాల్య వివాహాలకు జరక్కుండా, పిల్లల దత్తత విషయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఏవైనా సమస్యలు వస్తే వెంటనే స్పందించేందుకు వీలుగా హెల్ప్ లైన్ నెంబర్స్, మహిళ చట్టాలతో కూడిన గోడ ప్రతులను ప్రతి ఇంటికి అంటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి ఎవి.సుబ్బరాజు, జిల్లా సమహిళ, శిశు సంక్షేమ సాధికారిత అధికారి కె.విజయకుమారి, సౌత్ జోన్ డిఎస్‌పి భవ్య కిషోర్ మహిళా పోలీస్‌స్టేషన్ సిఐ మంగాదేవి, సిడిపిఒ సిహెచ్‌వి.నరసమ్మ , బేబిరాణి తదితరులు పాల్గొన్నారు.

సూరంపాలెం ప్రాజెక్టు పరిశీలన

ప్రజాశక్తి-గోకవరం

నీటి ఎద్దడితో వెలవెలబోయిన సూరంపాలెం ప్రాజెక్టును జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మండలంలో సూరంపాలెం ఆయకట్టు పరిధిలోని పంట పొలాలు నీటి ఎద్దడితో కట కటలా డుతున్నాయన్నారు. ఆరుగాలం పండించిన పంట చేతికొచ్చే సమయానికి నీరు అందకపోవడంతో రైతాంగమంతా ఆవేదన చెందుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోకుండా ఉన్న ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. గంగవరం, రంపచోడవరం ఏజెన్సీ మండలాల్లో ఆయన పర్యటించి సూరంపాలెం రిజర్వాయర్‌కు నీటిని రప్పించే సాధ్యాసాధ్యాలపై ప్రాజెక్ట్ అధికారులతో చర్చించారు. భూపతిపాలెం ప్రాజెక్టు నుంచి సూరంపాలెం ప్రాజెక్టుకు 18 కిలోమీటర్లు మాత్రమే దూరమని సుమారు రూ.4 కోట్లు వెచ్చిస్తే సూరంపాలెం రైతాంగానికి ఇబ్బందులు ఉండవన్నారు. ఇదే విషయంపై ఇరిగేషన్ ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తామని జ్యోతుల తెలిపారు. భూపతిపాలెం ఫేజ్-2 పూర్తి చేసుకోగలిగితే సూరంపాలెం రైతాంగానికి నీరు పుష్కలంగా అందుతుందన్నారు. ఇప్పుడు దాల్వా పంటను, మొక్కజొన్న పంటలను రక్షించుకోవడానికి తక్షణమే కాలువ పూడికతీత పనులను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, టిడిపి అధికార ప్రతినిధి ఎస్ఎస్.అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య బోర్డు మెంబర్ కొత్తా కొండబాబు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

ఆశాజ్యోతికి నారీరత్న అవార్డు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొవ్వూరు డివిజన్‌లోని టిబి ఎస్‌టిఎస్‌గా పనిచేస్తున్న వి.ఆశాజ్యోతికి ఉమన్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ నారీ రత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఆమె తణుకు టౌన్‌లో ఉంటూ సాహిత్య, సాంస్కృతిక, పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో అవార్డుకు ఎంపిక చేసింది. మార్చి 9న విజయవాడలో నిర్వహించనున్న అంతర్జాతీయ దినోత్సవంలో పురస్కారం ఆమె అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతిని పలువురు అభినందించారు.

రీ సర్వేను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రభుత్వం నిర్వహిస్తున్న భూములు రీ సర్వేను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ భారతి అన్నారు. తాళ్లపూడి పరిధిలో గల కుకునూరు సచివాలయం వద్ద వీరభద్రపురం రైతులకు భూముల రీసర్వేపై శుక్రవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడారు. డ్రోన్ ద్వారా సేకరించిన ఒఆర్ఐ మ్యాప్ ప్రకారం ఎవరికి ఎంత భూమి ఉన్నది అన్న వివరాలు ప్రకటించామన్నారు. భూ యజమానులకు ఎదురయ్యే ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని వాటిని పరిష్కరిస్తామన్నారు. రైతులు నుండి వినతులు సేకరించారు. అనంతరం అధికారులు రైతులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు, ఆర్ఐ రామకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, విఆర్ఒలు లీల, సంజీవ్, సంతోష్ సచివాలయ సర్వే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

మిడ్డే మీల్స్ పరిశీలనకు మండల స్థాయి కమిటీ

ప్రజాశక్తి - తాళ్లపూడి

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్నం భోజన విధి విధానాలు, సక్రమ నిర్వహణ పరిశీలించేందుకు మండల స్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేశామని ఎంఇఒ బాలామణి తెలిపారు. శుక్రవారం ఎంపిడిఒ ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంఇఒ-2 నెహ్రూజీ మాట్లాడారు. తహశీల్దార్ చైర్మన్‌గా ఈ కమిటీకి వ్యవహరిస్తారన్నారు. ఆయనతో పాటు ఎంపిడిఒ, ఎంఇఒలు, హెచ్ఎం, సివిల్ సప్లయిస్ అధికారి, పిహెచ్‌సి వైద్యాధికారి, ప్రజల తరపున ఎంపిపి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ కమిటీ సంయుక్తంగా కాని, లేదా సభ్యులు విడివిడిగా కానీ ప్రతి రోజూ లేక వారానికి ఒక రోజైనా పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలిస్తారన్నారు. విద్యార్థులతో పాటు భోజనం చేస్తారన్నారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ భారతి, ఎంపిడిఒ రమణ, డాక్టర్ హారికగుప్తా, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, హెచ్ఎం సుబ్బలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు నామన పరమేశ్వరరావు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లోనూ ఆమె...

నేడు అనేక రంగాల్లో మహిళలు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకూ సకల రంగాల్లోనూ స్త్రీలు సమున్నత స్థానాల్లో విశేష కృషి చేస్తున్నారు. ఉత్పత్తి రంగంలో భాగస్వామ్యంతో మహిళా సాధికారతను సాధించేందుకు అడుగులు ముందుకు వేస్తున్నారు. సరైన అవకాశాలు ఇస్తే వారు మరింత అభివృద్ధిని సాధిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉత్పత్తిలో స్త్రీల సమాన భాగస్వామ్యంతోనే దేశం అభివృద్ధి పథంలో పురోగమిస్తుంది. చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం నేటికీ లభించడం లేదు. రిజర్వేషన్ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయే తప్ప, మహిళలకు న్యాయం చేయాలనే ఆలోచనలు పాలకులకు ఉండట్లేదు. స్త్రీలు స్వాతంత్ర్యానికి అనర్హులని చెప్పే మనుధర్మాన్ని మళ్లీ తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న శక్తులు రాజ్యమేలుతున్న కాలం ఇది. ఇలాంటి సమయంలో అన్నింటినీ అధిగమించి పలువురికి స్ఫూర్తిగా నిలిచిన కొందరి మహిళామణుల మనస్సులోని భావాలు వారి మాటల్లోనే....

:: ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి ::

చదువు చాలా ముఖ్యం

మహిళల జీవితంలో చదువు చాలా ముఖ్యం. చదువుకుంటేనే భవిష్యత్తులో ఒకరిపై ఆధారపడే అవసరం ఉండదు. ఆర్థికంగా, స్థిరంగా ఉండొచ్చు. జీవితంలో ఎన్ని సవాళ్లు వచ్చినా చదవు ఉంటే వాటిని అధిగమించి ముందుకెళ్లొచ్చు. ప్రస్తుతం మనమంతా సాంకేతియుగంలో ఉన్నాం. సోషల్ మీడియాకు అంకితం కాకుండా డిజిటల్ ప్రపంచాన్ని మంచిగా ఉపయోగించుకుంటూ ఎదగాలి. డిజిటల్ మీడియాతో పక్కదారి పట్టకుండా జీవితాన్ని అందంగా మలుచుకోవాలి. పిల్లల పట్ల బాధ్యతగా ఉండాలి. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ద్వారా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. అందర్నీ గౌరవిస్తూ మనం కూడా గౌరవంగా జీవించాలి. అప్పుడే సమాజంలో మార్పు వస్తుంది.

- భవ్యకిషోర్, డిఎస్‌పి, సౌత్ జోన్, రాజమహేంద్రవరం

అమ్మ లేకపోతే జగతి లేదు

అమ్మ లేకపోతే జగతి లేదు. అమ్మ మీదే ప్రపంచం ఆధారపడి ఉంది. అమ్మను గౌరవించే లక్షణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి. ప్రతి స్త్రీ మూర్తి నిగూఢమైన కట్టుబాట్లతో అణచి వేయబడిన రోజు నుంచి 'మేమూ మాట్లాడుతాం' అనే రోజుకు ఎదిగింది. ఓల్డేజ్ హోమ్‌లు, జైళ్లు అవసరం లేని రోజులు రావాలి. అటువంటి రోజులు రావాలంటే ప్రేమ, ఆదరణతోనే సాధ్యం. ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్న యువత వెలుగు రేఖల్లా విరజిల్లాలి. ఈ వెలుగు ఒకనాటికి సూర్యుడిలా పురోగమించాలి. టెక్నాలజీని సమాజ పురోభివృద్ధికి వినియోగించుకోవాలి.

- ప్రసన్నశ్రీ, విసి, నన్నయ యూనివర్శిటీ

సమాన అవకాశాల కల్పనలో విఫలం

నేటి మహిళ అన్ని రంగాల్లోనూ ముందుకు దూసుకుపోతోంది. అయినా వారికి సమానమైన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. మనువాద సిద్ధాంతాన్ని తలకెత్తుకున్న కేంద్ర ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించాల్సింది పోయి మహిళలపై దాడులకు, అత్యాచారాలకు పాల్పడే నిందితుల పక్షాన నిలబడుతోంది. మహిళా రక్షణను మరింత ప్రశ్నార్థకం చేస్తుంది. మహిళల శ్రమను గుర్తించి వారికి పురుషులతో పాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. మహిళల రక్షణకు సమగ్రచట్టం తీసుకురావాలి. వీటిపై అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో ప్రతి మహిళా పోరాడాలి

- టి.తులసి, ఐద్వా జిల్లా కార్యదర్శి, తూర్పుగోదావరి

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి. ఆర్థికంగా బలోపేతం కావాలి. ఆ విధంగా వారి కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుంది. ఆ దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే దిశగా అడుగులు వేస్తోంది. జిల్లాలోనూ ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్నాం. స్వయం సహాయక సంఘాలు మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మంచి మార్కెట్ సదుపాయాలు కల్పించేందుకు బ్రాండింగ్ కల్పించేందుకు కృషి చేస్తున్నాం. మల్కా వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు యువతను ఆకర్షించే దిశగా చర్యలు అడుగులు పడుతున్నాయి.

- పి. ప్రశాంతి, కలెక్టర్, తూర్పుగోదావరి జిల్లా

ప్రతి రంగంలోనూ ఉత్తమ ప్రతిభ

ప్రతి రంగంలోనూ మహిళలు ఉత్తమ ప్రతిభ కనబర్చాలి. ఆ దిశగా మరింత కృషి పెరగాలి. పురుషులతో పోల్చితే క్షేత్రస్థాయిలో కొంత సమస్యలున్నప్పటికీ విధి నిర్వహణలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఆత్మస్థయిర్యంతో అధిగమించాలి. వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా క్రమశిక్షణను అలవర్చుకోవాలి. మహిళా ఉద్యోగులు, అడ్వకేట్స్ వారి హోదాకు మరింత వన్నె తెచ్చేలా వ్యవహరించాలి. మా ఇద్దరు అమ్మాయిలూ న్యాయవాదులే. జూనియర్ అడ్వకేట్స్ విధి నిర్వహణలో కష్టపడే తత్వం అలవర్చుకోవాలి. విధి నిర్వహణలో నిజాయతీగా వ్యవహరించాలి.

- గంధం సునీత, జిల్లా ప్రధాన న్యాయమూర్తి

కార్టూ'నిజం'



ఎల్ఐసి మహిళా ఉద్యోగుల వితరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్ఐసి రాజమహేంద్రవరం డివిజనల్ ఆఫీసు మహిళా ఉద్యోగులు పలు వితరణ కార్యక్రమాలు చేపట్టారని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్ తెలిపారు. ఎల్ఐసి రాజమండ్రి వర్కింగ్ మహిళా కన్వీనర్ ఆర్.శిరీష నేతృత్వంలో వీటిని నిర్వహించారని తెలిపారు. జాంపేటలోని బిసి బాలికల వసతి గృహం, దేవిచౌక్‌లో ఉన్న వసతిగృహంలో విద్యార్థులకు రూ.10వేల విలువైన, పరీక్ష సామగ్రి, బిస్కెట్ ప్యాకెట్లను అందించారు. శ్రీ గౌతమి జీవకారుణ్య సంఘంలో 80 మంది వృద్ధులకు బియ్యం, కందిపప్పు, సబ్బులు, నూనె, సీలింగ్ ఫ్యాన్‌లు, బల్బులు, నీటి ట్యూబ్‌లు, మజ్జిక ప్యాకెట్లు అందించారు. జియోన్ అంధ పాఠశాలకు బియ్యం, కందిపప్పు, సబ్బులు తదితర వస్తువులను అందించారు. మొత్తం రూ.40 వేల విలువైన వస్తువులను వితరణ చేసినట్లు శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణ శ్రీదేవి, దుర్గ, రామలక్ష్మి, ప్రమద్వర, పిబి.రాజ్యం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. యూనియన్ అధ్యక్షులు ఎస్ఆర్‌జె మాథ్యూస్, ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్ అభినందించారు. ఈ కార్యక్రమం నిర్వహణలో సహకరించిన ఎకె.విశ్వనాథ్, బి.శ్రీనివాసరావు, ఎస్.గనెయ్య, సత్యదేవ, డి.శ్రీనివాస్, పిఎస్ఎన్.రాజు, వి.ఈశ్వరరావులకు, వార్డెన్‌లు, సౌజన్య, జీవకారుణ్య సంఘం విజయకుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

వితరణ అందిస్తున్న ఎల్ఐసి మహిళా ఉద్యోగులు

సువర్ణ వేణికి గౌరవ పురస్కారం

ప్రజాశక్తి - కడియం

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయిని డాక్టర్ బూసి సువర్ణవేణి గౌరవ మహిళా పురస్కారం దక్కింది. సహాయ సొసైటీ భీమవరం, కృపానివాస్ సోషల్ సర్వీసెస్ నర్సాపురం వారి సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు భీమవరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవనంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎపిఎస్‌పి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కె.కృష్ణవేణి తదితర ప్రముఖులు చేతులు మీదుగా ఆమె పురస్కారాన్ని అందుకున్నారు. ఈ వేడుకల్లో నిర్వాహకులు ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ జిల్లా సభ్యురాలు జిల్లెళ్ల సత్యసుధామయి, మైలాబత్తుల జ్యోతి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పురస్కారం అందుకుంటున్న సువర్ణవేణి

ఉద్యోగినులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఆటలపోటీలు ఉత్సాహంగా జరిగాయి. జిల్లాలోని 59 ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో సుమారు 200 మంది క్రీడాకారిణిలు పాల్గొన్నారు. ఈ పోటీలను ఆర్ట్స్ కాలేజీ ఆఫీసు సూపరింటెండెంట్ డాక్టర్ చింతా శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షుడు పి.గిరిప్రసాద్‌వర్మ మాట్లాడుతూ జిల్లాలోని మహిళా ఉద్యోగులు అన్ని రంగాల్లో విజయవం సాధించాలన్నారు. చింతా శ్రీదేవి మాట్లాడుతూ మహిళలకు క్రీడా పోటీలను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎపిజిఇఎ మహిళా విభాగం నాయకులు సిహెచ్‌వి.లక్ష్మి మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎపిజిఇఎ తన వంతు సహకారం అందిస్తుందన్నారు. మహిళా విభాగం నాయకులు పి.అంజలిశ్రీ, జి.సుజాత, ఒ.లక్ష్మి, జి.హైమావతి, ఆయా విభాగాల మహిళా టీమ్స్‌కు నాయకత్వం వహించారు.కబడ్డీ, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, టెన్నికాయట్, స్పీడ్‌బాల్, రన్నింగ్, లెమన్ అండ్ స్పూన్, థ్రెడ్ అండ్ నీడిల్ తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి. మార్చి 8 అంతర్జాతీయ దినోత్సవాన్ని ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాలులో సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తామన్నారు. పలు శాఖల జిల్లా అధికారులు ఈ సభలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిజిఇఎ జిల్లా నాయకులు జి.సత్యరమేష్, కె.నాగసురేష్, కె.దినేష్, బి.అప్పారావు, గోపాలరాజు, రాజానగరం పిహెచ్‌సి సీనియర్ అసిస్టెంట్ ఎన్.గంగాభవాని తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రకృతి సాగు విస్తీర్ణం పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ప్రకృతి సాగు విస్తీర్ణాన్ని పెంచాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, హార్టికల్చర్ క్షేత్ర స్థాయి అధికారులతో 2024-25 లక్ష్య సాధన , 2025-26 లక్ష్యాలు, యూనిట్ ఇన్‌ఛార్జిల పనితీరుపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 30,641 మంది రైతులు 46 వేల ఎకరాల్లో ప్రకృతి సాగు చేపట్టేలా లక్ష్యం పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకూ 37,844 మంది రైతుల ద్వారా 44,200 ఎకరాల్లో ప్రకృతి సాగు చేస్తున్నామన్నారు. ప్రకృతి సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల ద్వారా అందిస్తున్న చేయూతపై రైతులలకు అవగాహన కోసం తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే యూనిట్ ఇన్‌ఛార్జిలు, ఐసిఆర్‌పిలు, ఆర్ఎస్‌కె సహాయకులు, ఇతర సిబ్బంది పనితీరుపై ఆరాతీశారు. రాబోయే సమావేశం నాటికి ఖరీఫ్ రబీ 2025-26 ఈ క్రాప్ డేటా వివరాలు ఎంత మేరకు కన్వర్షన్ చెయడంపై నివేదిక ఇవ్వాలన్నారు. బల్క్ డేటా వివరాలు ప్రకారం కాకుండా ఆర్ఎస్‌కె వారీగా సమీక్ష చేస్తామన్నారు.

సమీక్ష చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి

హార్టికల్చర్ క్షేత్ర స్థాయి అధికారులకి నేచురల్ ఫార్మింగ్ లక్ష్యం ఇవ్వక పోవడంపై ప్రశ్నించారు. 2025-26లో హార్టికల్చర్ సాగు విస్తీర్ణం పెంచడంపై దృష్టి పెట్టాలన్నారు. హార్టికల్చర్, జిల్లా సూక్ష్మ నీటిపారుదల ప్రాజెక్టు ఏకతాటిపై కలిసి పని చేయాలన్నారు. వీటిని విడివిడి గా చూపవద్దని స్పష్టం చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు మాట్లాడుతూప్రీ-మాన్‌సూన్ డ్రై సోవింగ్ కింద 47,600 ఎకరాలు లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. హార్టికల్చర్‌లో 10 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం లక్ష్యం నిర్దేశించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి బి.సుజాతకుమారి, డిపిఎం బి.తాతారావు, అదనపు డిపిఎం ఎమ్‌డి వలీ, వ్యవసాయ సహాయ సంచాలకులు, ఇతర అనుబంధ క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మహిళా వసతి భవనంలో ఏర్పాటు చేసిన శిశు సంరక్షణ కేంద్రం(చైల్డ్ క్రాల్)ను జిల్లా ప్రధాన న్యాయ మూర్తి గంధం సునీత శుక్రవారం ప్రారంభించారు. ప్రిన్సిపల్ రామచంద్ర సంకల్పంతో సమన్వయ కర్త, ఆంగ్ల అధ్యాపకురాలు డాక్టర్ బి.భవాని నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత మాట్లాడుతూ శిశుసంరక్షణ కేంద్రం ఏర్పాటు ఆదర్శనీయమన్నారు. ప్రిన్సిపల్ మాట్లా డుతూ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా సాధికారికతలో భాగంగా కళాశాల మహిళా మాతృ ప్రపంచానికి ఈ ప్రాంగణాన్ని అంకితం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.అనూష, డాక్టర్ బి.సుబ్బలక్ష్మి, షేక్. జరీనా, డాక్టర్ విడి ప్రవీణ, డాక్టర్ ఐ.రాజేశ్వరి, డాక్టర్ ఎస్.సుజాత పాల్గొన్నారు.

చైల్డ్‌కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న గంధం సునీత

నేరాలు ఘోరాలు

బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి శివారు వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు గాయాల పాలయ్యారు. ప్రైవేట్ సంస్థలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న చిడిపి గ్రామానికి చెందిన షేక్ పీర్ సాహెబ్, లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న బల్లిపాడు గ్రామానికి చెందిన పోనుకుమాటి నవీన్ మోటార్ సైకిల్‌పై ఎదురెదురుగా వెళ్తూ ఢీకొన్నారు. గాయపడినన ఇద్దర్నీ 108లో రాజమండ్రి తరలించారు. ఈ ప్రమాదంలో రెండు స్కూటర్లు నుజ్జునుజ్జు అయ్యాయి.

గ్యారేజీలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - ఆలమూరు

కారు గ్యారేజీలో అగ్నిప్రమాదం చోటు చేసుకుని రెండు కార్లు దగ్ధమైన ఘటన మండలంలోని జొన్నాడలో గురువారం అర్ధరాత్రి జరిగింది. 216(ఎ) నెంబరు గల జాతీయ రహదారి చెంతన ఉన్న కాలా సురేష్‌కు చెందిన కారు గ్యారేజీలో వెలుపల గురువారం అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో వర్కర్లు ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ఖరీదైన రెండు కార్లు అగ్నికి ఆహుతయ్యాయని వాటి విలువ సుమారు రూ.ఐదు లక్ష లు ఉంటుందని గ్యారేజ్ యజమాని తెలియజేశారు. విషయం తెలుసుకున్న హైవే పోలీస్ సిబ్బంది, అగ్నిమాప సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేసి వివరాలు సేకరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారు పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వై.రామవరం మండలం చవిటి దిబ్బల గ్రామానికి చెందిన వలల చిన్నబ్బాయి జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయునిఆ పనిచేస్తున్నారు. ఆర్ఎస్ విజయదుర్గ ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో పనిచేస్తుంది. ఇరువురూ శుక్రవారం ఉదయం మోటర్ బైక్‌పై వెళుతుండగా కొత్తపల్లి గ్రామంలోని పెట్రోల్ బంకు దాటుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో వలల చిన్నబ్బాయి అక్కడికక్కడే మృతి చెందాడు. విజయదుర్గకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై గోకవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంటైనర్ దగ్ధం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి జాతీయ రహదారి డైమండ్ జంక్షన్ సమీపంలో హైదరాబాద్ నుంచి అనకాపల్లికి పార్శిల్ లోడుతో వెళుతున్న లాజిస్టిక్ కంటైనర్ శుక్రవారం దగ్ధమైంది. కేబిన్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి కంటైనర్ దగ్ధమైంది. దీంతో కంటైనర్‌లోకి మంటలు వ్యాపించడంతో లోపల ఉన్న సుమారు 80 లక్షలు విలువచేసే సామాగ్రికాలి బూడిదయ్యాయి. డ్రైవర్ అప్రమత్తమై ప్రాణాలు దక్కించుకున్నాడు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపుచేశారు. దేవరపల్లి సిఐ నాయక్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఘటనా ప్రాంతాన్ని సందర్శించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

భార్యపై చాకుతో దాడి

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం గ్రామానికి చెందిన వివాహితపై భర్త చాకుతో విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటనలో పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక దళిత పేటకు చెందిన ఏమని భవాని, డి.పోలవరానికి చెందిన లోవరాజుకు ఇచ్చి కొద్దికాలం క్రితం వివాహం చేశారు. భార్యపై అనుమానంతో లోవరాజు తరచూ గొడవపడేవాడు. దీంతో భవాని అన్నవరంలో తమ పుట్టింటి వద్ద ఉంటోంది. శుక్రవారం లోవరాజు భార్య వద్దకు వచ్చి ఆమెతో గొడవపడి చాకుతో విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచాడు. స్థానికులు బాధితురాలిని చికిత్స నిమిత్తం తుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుని అదుపులో తీసుకున్నట్టు ఎస్ఐ హరిబాబు తెలిపారు

లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

విజయవాడ నుంచి కాకినాడకు సరుకులు రవాణా చేస్తున్న లారీ బోల్తా పడి, డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. విజయవాడ నుంచి కాకినాడ డిమార్ట్‌కు సరుకులు రవాణా చేసే కంటైనర్ రోడ్డుకు అడ్డుగా బోల్తా పడడంతో తీవ్రగాయాలైన డ్రైవర్‌ను స్థానికులు కాకినాడ ప్రభుత్వాఆసుపత్రికి తరలించారు. కంటైనర్‌ను పోలీసులు రోడ్డుపై తొలగించారు.

ఆటో ఢీకొని యువకునికి గాయాలు

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట-జి.రాగంపేట రోడ్డు జగనన్న కాలనీ వద్ద శుక్రవారం ఆటో ఢీకొని యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటో జగనన్న కాలనీ నుండి మెయిన్ రోడ్డు మీదకు వస్తున్న సమయంలో సైకిల్‌పై జగనన్న కాలనీకి యువకుడు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. లంకా పవన్ కుమార్ తలకు తీవ్ర గాయం కాగా అతనిని చికిత్స నిమిత్తం స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

శిక్షణలో మాట్లాడుతున్న సీతారామశర్మ

అభ్యుదయ రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-గండేపల్లి

ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక పరిధిలోని 13 గ్రామాలకు చెందిన సర్పంచులకు, అభ్యుదయ రైతులకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు ఏ విధంగా పరిశోధన, విస్తరణ ద్వారా చేయూతనందిస్తుందో ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎ.సీతారామ శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

రెయిన్ గేజ్ పరిశీలన

ప్రజాశక్తి - గోపాలపురం

తహశీల్దార్ కార్యాలయంపై ఉన్న రెయిన్ గేజ్‌ను కొవ్వూరు ఆర్‌డిఒ కార్యాలయ ఉప గణాంక అధికారి పి.సోమరాజు శుక్రవారం పరిశీలించారు. అనంతరం వర్షపాత నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఉప గణాంక అధికారి సోమరాజు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వేసవిలో మండలాల్లోని వర్షపాత నమోదు యంత్రాలను పరిశీలించి నమోదులో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎఎస్‌ఒలు జోడాల వెంకట్,ఉప్పాటి చిన్ని ఉన్నారు.

నరసింహమూర్తి నేత్రాల దానం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం దారవరం గ్రామానికి చెందిన మద్దుకూరి నరసింహమూర్తి (92) నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఆయన శుక్రవారం మృతి చెందారు. నిడదవోలు లయన్స్ నేత్ర వైద్యశాల సిబ్బంది వచ్చి కార్నియాలను సేకరించారు. మృతుని కోరిక మేరకు నేత్ర దానం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

పన్నులు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి - దేవరపల్లి

జిల్లా పంచాయతీ అధికారి, డివిజన్ పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు దేవరపల్లి గ్రామంలో 2024 -25 సంవత్సరానికి సంబంధించిన ఇంటి, కుళాయి పన్నులు మరియు వ్యాపారం చేయుచున్న దుకాణ యజమానులు వ్యాపార అనుమతుల లైసెన్సు ఫీజులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కార్యదర్శి నిట్టా రవి కిషోర్ తెలిపారు కోరారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు పంపిస్తామని తెలిపారు.

'చలో పిఠాపురం' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - కోరుకొండ

చలో పిఠాపురం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ జనసైనికులకు పిలుపునిచ్చారు. కోరుకొండలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసైనికుల వల్లే తాను గెలిచానని, జనసైనికుల జోలికి వస్తే ఊరుకోబోమన్నారు. పదకొండు ఏళ్లుగా బెదిరింపులు భరించి, నిలబడి, పోరాటం చేసి చివరకు గెలిచామన్నారు. జనసేన పార్టీ ప్రశ్నించిడానికే పుట్టిందన్నారు. ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి -దేవరపల్లి

జనసేన ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు ఆధ్వర్యంలమూ శుక్రవారం సమీక్ష చేశారు. దేవరపల్లిలో బిహెచ్ఎస్ఆర్‌విఎల్ఎం కాలేజ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆవిర్భవ దినోత్సవానికి ప్రయాణ ఏర్పాట్లపై ముఖ్య నేతలతో చర్చించారు. ఆవిర్భవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవికుమార్, జి.సువర్ణరాజు, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలకు 16 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - తాళ్లపూడి, చాగల్లు

తాళ్లపూడి, చాగల్లు మండలాల్లో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షలకు 16 మంది గైర్హాజరయ్యారు. తాళ్లపూడిలో 11 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎగ్జామ్ ఛీఫ్ గౌరీనాథ్ తెలిపారు. వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రానికి 209 మందికి 198 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపారు. చాగల్లు శ్రీవెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పరీక్షలకు 104 మందికి 99 మంది హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ కె.పావని తెలిపారు.

పుష్కరాల నేపథ్యంలో ఢిల్లీ బృందం పర్యటన

ప్రజాశక్తి - సీతానగరం

రానున్న పుష్కరాలు నేపథ్యంలో శుక్రవారం ములకల్లంక, పురుషోత్తపట్నం గ్రామాల్లో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరితో ఢిల్లీ నుంచి వచ్చిన సిద్దన్ రవిచంద్రన్ బృందం పర్యటించింది. రాజమహేంద్రవరం నుంచి రోడ్డు మార్గంలో కాతేరులో, పురుషోత్త పట్నంలో రామవరపు ఆవను, పర్యాటక ప్రాంతాన్ని బృందం సందర్శించింది. ములకల్లంకలో గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించింది. పుష్కరాల నేపథ్యంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఢిల్లీ బందానికి చేయాల్సిన పనులు, రహదారులు, రేవులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వంటి వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు పాల్గొన్నారు.

మిల్క్ బాయిలర్స్‌కు సిఐటియు సంఘీభావం

ప్రజాశక్తి - యానాం

జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మిల్క్ బాయిలర్స్ చేపట్టిన నిరసన శుక్రవారం నాలుగో రోజుకు చేరింది. వీరికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 23 ఏళ్ల నుంచి వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మిల్క్ బాయిలర్స్‌గా పని చేస్తున్న వందలాదిమంది సిబ్బందికి రూ.10 వేలు నుంచి రూ.18 వేలు వేతనం పెంచుతానని ముఖ్యమంత్రి రంగసామి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి, మల్లాడి సత్తిబాబు, అర్ధాని దినేష్, మెల్లం చిన్న, బీర స్వామి, దవులూరి పతి, చెక్కల అరుణ్ కుమార్ దీక్షా శిబిరానికి చేరుకుని మద్దతు తెలిపారు.

ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక మదర్ థెరిసా నర్సింగ్ కాలేజీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగినులు ఉషారాణి, కృష్ణకుమారి, మంగతాయారును సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, కాలేజి ప్రిన్సిపల్ కనకాల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా అరుణకుమారి

ప్రజాశక్తి - సీతానగరం

తూర్పుగోదావరి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన జనసేన వీరమహిళ కందికట్ల అరుణకుమారి, జిల్లా స్త్రీ నిధి డైరెక్టర్‌గా సంధ్యాల లక్ష్మి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ వీరిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

ఆందోళన చేస్తున్న అఖిలపక్షం నాయకులు

డంపింగ్ యార్డ్ సమస్యపై ఆందోళన

ప్రజాశక్తి - యానాం

డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్, సిపిఎం, విసికె తదితర పార్టీల నాయకులు స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధాని దినేష్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ సరిగా లేక ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వం ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావుకు అవేమీ పట్టడం లేదన్నారు. ప్రజలకు ఇబ్బంది లేని ప్రదేశానికి డంపింగ్ యార్డ్‌ను తరలించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి మాట్లాడుతూ పారిశుధ్యంపై రాజకీయం చేస్తున్నారని, రాజకీయ ప్రయోజనాలకు ప్రజలను వాడుకుంటున్నారన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం యానాం కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సేకరించిన చెత్తను డంప్ చేయడానికి స్థలం చూపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కానీ ఇప్పటివరకు స్థలం చూపించ లేదని విమర్శిం చారు. అనంతరం ఆర్ఎఒ మునిస్వామికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మెల్లం చిన్న, విళ్ల చిన్ని, చెక్కల అరుణ్ కుమార్, శ్రీమంతుల శ్రీధర్, పైడికొండల రాజాబాబు, సబ్బతి రాంబాబు, కె.మధు బాబు, టి.శ్రీనివాసరావు, గణేష్ పాల్గొన్నారు.

నర్సరీలకు పర్యాటక రంగం తోడ్పాటు అవసరం

ప్రజాశక్తి - కడియం

నర్సరీలకు పర్యాటక రంగం తోడ్పాటు ఎంతో అవసరమని నర్సరీ రైతులు అంటున్నారు. మండలంలోని కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ ఫార్మర్స్ నర్సరీ అసోసియేషన్ మాజీ పాలకవర్గ సభ్యులు, మరియు నర్సరీ రైతులు మొక్కలపై మరింత అవగాహన పెంచుకునేందుకు ఇటీవల వియత్నాం దేశం వెళ్లి శుక్రవారం తిరిగి స్వగ్రామాలు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వియత్నాంలో పలు నర్సరీల్లో సరి కొత్త రకాల మొక్కలను సందర్శించామన్నారు. మొక్కలు పెరగడానికి అనుసరించాల్సిన పద్ధతులు, తెగుళ్ల నివారణపై అడిగి తెలుసుకున్నామన్నారు. నర్సరీ అసోసియేషన్ మాజీ సెక్రటరీ గాద నాగేశ్వరావు మాట్లాడుతూ వియత్నాంలో నర్సరీ రంగం అభివృద్ధి చెందడానికి శాస్త్ర సాంకేతికతతో పాటు పర్యాటక రంగం ఎంతో తోడ్పడుతుందన్నారు. బోటింగ్ ఉండటం వల్ల విదేశీ పర్యాటకులు ఎక్కువగా వస్తున్నారన్నారు. బోట్లు, రెస్టారెంట్‌లతో పాటు పలు రకాలుగా వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. మన జిల్లాలోకూడా బోటింగ్ ఏర్పాటు చేయడానికి చాలా ప్రదేశాలున్నాయన్నారు. ఇక్కడ కూడా వియత్నాం తరహాలో ఏర్పాట్లు చేస్తే వేలాది మందికి ఉపాధి దొరుకుతుదన్నారు.

వియత్నాంలో కడియం నర్సరీ రైతులు

మన ప్రాంతంలో కూడా ప్రభుత్వం పర్యాటక రంగాన్ని నర్సరీ రంగానికి అనుసంధానం చేస్తూ, మరింత శాస్త్ర సాంకేతికతను రైతులకు అందేలా చూస్తే అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పొందు తాయని తెలిపారు. ఈ పర్యటనకు వెళ్లిన వారిలో నర్సరీ అసోసియేషన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ పెనుమాక కొండబాబు, మాజీ ట్రెజరర్ తాడాల బాలమురళీకృష్ణ, మాజీ సెక్రటరీ బొరుసు సుబ్బారాయుడు, పెనుమాక ప్రవీణ్, మల్లు ప్రసాద్, పెద్దిరెడ్డి శేషారావు తదితరులున్నారు.

దుళ్ల జడ్‌పిహెచ్ పాఠశాలలో ల్యాబ్ ఆన్ వీల్స్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల గణిత విభాగం వారు ల్యాబ్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా కడియం మండలం దుళ్ళ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు సంబంధించిన గణిత విభాగాధిపతి జి.చంద్రశేఖర్, గణిత అధ్యాపకులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. 8,9,10 తరగతుల విద్యార్థులకు గణిత శాస్త్రంలో మెలకువలను నేర్పించారు. అధ్యాపకులు, ఉపాధి అవకాశాల గురించి, బీజ గణిత ఉపోద్ఘాతం గురించి, గణిత శాస్త్ర ప్రాముఖ్యత గురించి, గణితంలోని ఫిబోనసి సిరీస్ గురించి, గణిత శాస్త్ర మేధావుల తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం పి.సంధ్యారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM

e-Procurement Tender Notice dt. 06-03-2025

Tender Notice No. 212, 213, 214 & 224/MCR/General/2024-25 with total EC Value of Rs. 65,74,199/-

Name of the Scheme	General Funds	General Funds
No. of Works	02 Works	02 Works
Bid Document download starting date	05-03-2025 at 10.00 P.M	06-03-2025 at 10.00 A.M
Bid Document download end date	20-03-2025 at 2.00 P.M	20-03-2025 at 2.00 P.M
Last date and Time for receipt of Bids	20-03-2025 at 2.30 P.M	20-03-2025 at 2.30 P.M
Commercial Bid Opening date	20-03-2025 at 3.00 P.M	20-03-2025 at 3.00 P.M

Name & Address of the Concerned Officer Commissioner, Municipal Corporation, Rajamahendravaram.
Further details can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- **KETAN GARG**, IAS.,
Commissioner, Municipal Corporation, Rajamahendravaram

పురపాలక సంఘ కార్యాలయం, కొవ్వూరు

ఆర్.ఒ.సి. నెం. 5(1)/2025/ఇ1 తేది.07-03-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో మొత్తము రూ. 75.37 లక్షల విలువ గల (8) పనులను చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.07-03-2025 సాయంత్రం గం॥ 5.00 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.24-03-2025 సాయంత్రం గం॥ 4.00లకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.24-03-2025 సాయంత్రం గం॥ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.24-03-2025 సాయంత్రం గం॥ 5.00 నుండి

సం/- **టి.నాగేంద్రకుమార్**
కమిషనర్, కొవ్వూరు పురపాలక సంఘము

సామర్లకోట పురపాలక సంఘం
ఇంజినీరింగ్ విభాగము

ఆర్.ఒ.సి. నెం. 728/2020-ఇ1 తేది: 05-03-2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

సామర్లకోట పురపాలక సంఘం 15వ ఆర్థిక సంఘం నిధులు ఇ.సి.వి. 76.41 లక్షలతో 14 పనులు, జనరల్ నిధులతో ఇ.సి.వి. రూ. 24.33 లక్షలతో 7 పనులను చేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిని ఆన్లైన్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది : ది. 06-03-2025 ఉదయం గం॥ 10.30 ల నుండి
2. టెండర్లు స్వీకరించుటకు ముగింపు తేది : ది. 20-03-2025 ఉదయం గం। 10.30ల వరకు

తదుపరి వివరముల కొరకు www.tender.apeprocurement.gov.in నందు 'e' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ వెబ్‌సైట్ నందు పొందవచ్చు.

సం/- **కమిషనరు**
సామర్లకోట పురపాలక సంఘం

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
8 March WOMAN'S DAY



ఈ సమాజంలో ప్రతి మహిళ శక్తివంతమైన వారిగా ఎదగాలని మనసారా కోరుకుంటూ... మహిళలందరికీ ఇవే మా హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

ఎ.గజలక్ష్మి గారు
ఇన్‌ఛార్జ్ సి.డి.పి.ఒ., కొత్తపేట

జి.నాగ సత్యవేణి
ICDS సూపర్‌వైజర్, ఊబలంక సెక్టార్

వై.హిమశ్రీ
ICDS సూపర్‌వైజర్, రావులపాలెం సెక్టార్

షేక్ ఫాతిమా బీబీ
ICDS సూపర్‌వైజర్, గోపాలపురం సెక్టార్

మహారాజశ్రీ 2వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 727/2023

Between:
Kandakatla Veera Venkata Lakshmi, W/o. Shiva Shankar, Hindu, aged 40 years, D.No. 35-10-3, Mangalavarapu peta, Rajamahendravaram. ...*Plaintiff*

AND

Geddam Raja Reddy, W/o. Malla Reddy, Hindu, aged 62 years, Business, D.No. 36-13-2/3, Adireddyvari Veedhi, Near Velamala Ramalayam, Innispeta, Rajamahendravaram. ...*Defendant*

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 26-3-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **ఎస్.కుమార్**
07-3-2025 అడ్వకేట్స్, రాజమండ్రి

CHANGE OF NAME

I, **BONI JASHUVA RATNAM**, S/o. Boni Diva Sadguna Rao, R/o. D.No.2-52-21, Srinagar, Kakinada - 533 003, Kakinada District, A.P., have changed my name from **Boni Jashuva Ratnam** (old Name) to **BONI JASHUVA** (new Name). This is for all purposes.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

దాసరి శ్రీలక్ష్మి, W/o. రామకృష్ణ, డో.నెం. 86-1-5-1, జె.ఎన్.రోడ్డు, మంతెన గార్డెన్స్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ దస్తావేజు నెం. 8564/2014, Dt. 14-07-2014,** కడియం సబ్ రిజిష్టర్ వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు **ది. 01-3-2025వ తేదీన** కడియం సబ్‌రిజిష్టర్ ఆఫీసు నుండి ధవళేశ్వరం వస్తుండగా ధవళేశ్వరం బస్టాండ్ ఏరియా వద్ద పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

దాసరి శ్రీలక్ష్మి
డో.నెం. 86-1-5-1, జె.ఎన్.రోడ్డు
మంతెన గార్డెన్స్, రాజమహేంద్రవరం
తూ॥గో॥జిల్లా, సెల్: 93936 92323

పాస్‌పోర్టు పడిపోయినది

కడియాల దుర్గాప్రసాద్, తండ్రి: నరసింహారావు అను నేను కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, మల్లిశాల గ్రామ కాపురస్తుడిని. నా పాస్‌పోర్టు IND B0436869 నంబర్ కలిగిన పాస్‌పోర్టు మల్లిశాల నుంచి జగ్గంపేట వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది నంబర్‌ను సంప్రదించగలరు.

కడియాల దుర్గాప్రసాద్
మల్లిశాల గ్రామం, జగ్గంపేట మండలం
కాకినాడ జిల్లా
సెల్: 93988 01412

గౌరవ ఆం.ప్ర. రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ.

I.A. No. 408/2024 in F.A. No. 207/2024

బిట్వీన్:
కాజ పద్మ ...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
రామయ్య వేణు మరియు ఇతరులు ... ప్రతివాదులు

ఆర్1 : మొదటి ప్రతివాది :

రామయ్య వేణు, తండ్రి : రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్ కమ్ బిల్డర్, రాఖి అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.73-22-4ఎ, ఫ్లాట్ నెం.28, గెయిల్ ఆఫీసు వెనుక సందు, బి.కె.నగర్, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమహేంద్రవరం-533103, తూర్పుగోదావరి జిల్లా.

ఆర్2 రెండవప్రతివాది :

రాఖి అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టర్ కమ్ బిల్డర్, రామయ్య వేణు, డోర్ నెం.73-22-4ఎ, ఫ్లాట్ నెం.28, గెయిల్ ఆఫీసు వెనుక సందు, బి.కె.నగర్, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమహేంద్రవరం-533103, తూర్పుగోదావరి జిల్లా.

గౌరవ శ్రీ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ వారి ఉత్తర్వులు తేది 21-1-2025 ప్రకారం పైన తెలిపిన ప్రతివాదులకు ఈ విధంగా తెలియ జేయటమైనది. వాయిదాతేది : 12-3-2025న పైన తెలిపిన ప్రతివాదులు ప్రత్యక్షంగా గానీ, తమ న్యాయవాదుల ద్వారా గానీ శ్రీ కమీషన్ వారి ముందు ఉదయం 10-30 గం.లకు హాజరు కాగలరని, లేనిచో పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయుచున్నాము.

స్థలం:రాజమహేంద్రవరం, ఇట్లు
తేది : 7-3-2025
కూశెట్టి శివప్రసాద్,
ముద్దాడ సత్యనారాయణ,
పిటీషనరు తరపు న్యాయవాదులు
విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.
సెల్ : 9885416001.